క్లుప్తంగా

పంట కోత ప్రయోగాలు ఎంతో కీలకం


సదస్సులో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి బోసుబాబు

ముమ్మిడివరం: ఆహార ఉత్పత్తులను అంచనా వేయడంలో పంట కోత ప్రయోగాలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా వ్యవసాయాధికారి వి.బోసుబాబు అన్నారు. ముమ్మిడివరం వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని క్షేత్ర స్థాయి సిబ్బందికి మంగళవారం పంట కోత ప్రయోగాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు వ్యవసాయాధికారి బోసుబాబు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. పంట కోత ప్రయోగాల ప్రాముఖ్యత, క్షేత్ర స్థాయిలో పంటకోత ప్రయోగాలు నిర్వహించే పద్ధతి వివరించారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఎంవీ రామారావు, డిప్యూటీ డివిజనల్ స్టాటిస్టిక్ అధికారి డి.ప్రభాకరరావు, ఎ.ప్రభుదాస్, మండల వ్యవసాయాధికారులు ఎస్.ప్రశాంతకుమార్, ఎం.వాణి, కె.ప్రవీణ్‌కుమార్, ఏఎస్ఓలు కేఎల్ఎన్ శాస్త్రి, డి.బాలశ్రీనివాస్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం


వానపల్లిపాలెంలో తాగునీటి పైపులైనుకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ జానకి

ఉప్పలగుప్తం: మండలంలోని వానపల్లిపాలెం గ్రామంలో రూ.5 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి, రూ.5 లక్షల ఎంపీపీ నిధులతో తాగునీటి సరఫరా పైపులైనుకు మంగళవారం ఎంపీపీ దంగేటి వీర అచ్యుత జానకి శంకుస్థాపన చేశారు. గత కొంత కాలంగా వానపల్లిపాలెం వినాయకుని గుడి సెంటర్‌లో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతుండటంతో బైపాస్ పైపులైను ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను పరిష్కరిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులంతా ఎంపీపీ జానకికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దంగేటి రాంబాబు, నల్లా నాయుడు, వల్లభ రెడ్డి రాంబాబు, నల్లా సూర్యప్రకాష్, రామకృష్ణ, ఆదినారాయణ, దుర్గారావు, వీరభద్రరావు, బుజ్జి, రమేష్, ప్రసన్న, ఎంపీడీవో కె.వెంకటేశ్వర ప్రసాద్, ఈవోపీఆర్‌డి కేఎస్ గౌరీకుమారి పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం


కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న మేనేజర్ గోవిందరాజన్

అల్లవరం: రాజమండ్రి అసెట్ ఓఎన్‌జీసీ సహకారంతో బోడసకుర్రు హైస్కూల్ ఆవరణలో సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. ఎల్‌వీ ప్రసాద్ నేత్ర విజ్ఞాన సంస్థ హైదరాబాద్ వారి సౌజన్యంతో 700 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 100 మందికి పైగా కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. కార్యక్రమంలో ఓఎన్‌జీసీ మేనేజర్ గోవిందరాజన్, సీజీఎం ఆర్ఎస్ రామారావు, హెచ్ఆర్ సురేష్‌కుమార్, రవిశంకర్, సోమనాథ్, ఉప సర్పంచ్ అడపా వెంకటేశ్వరరావు, అడపా శ్రీను, చింతం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ ఉపవాస ప్రార్థనలు ప్రారంభం


దాతలను సత్కరిస్తున్న మసీదు కమిటీ సభ్యులు

యానాం: నెల వంక దర్శనమివ్వడంతో ముస్లింలు పవిత్ర రంజాన్ ఉపవాస ప్రార్థనలను మంగళవారం నుంచి ప్రారంభించారు. చారిత్రక జామియా మసీదు, మసీదా కూబాలో అధిక సంఖ్యలో ముస్లింలు హాజరై రంజాన్ ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఇమామ్‌లు మహ్మద్ రఫీ, ఎండీ అజ్హానీలు పవిత్ర రంజాన్ మాస ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఉపవాస దీక్ష చేస్తున్న వారికి ఇఫ్తార్ విందును అందిస్తున్న దాతలను జామియా మసీదులో కమిటీ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు ఎస్‌కేఎం జిలానీ, ఉపాధ్యక్షుడు కరీమ్, ట్రెజరర్ ఎండీ జిలానీ, కార్యదర్శి సుబానీ, సహాయ కార్యదర్శి గౌస్ మొహీద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శేష వాహనోత్సవం

యానాం: పట్టణంలో కొలువైన భూసమేత వేంకటేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి స్వామివారి శేష వాహనోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గిరివెంకట మాధవరావు సోదరులు ఉత్సవదారులుగా నిర్వహించిన వాహనోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆర్ఏఓ మునిస్వామి, ఖండవల్లి రామకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలనలోనే ప్రజా సంక్షేమం

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్
- ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం


పేరూరులో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మంత్రి విశ్వరూప్


అమలాపురంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న పట్టణ పార్టీ నాయకులు

అమలాపురం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పాలనలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. మంగళవారం వైఎస్సార్ సీపీ 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని పేరూరులో పార్టీ జెండాను మంత్రి విశ్వరూప్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ సుదీర్ఘ ప్రజా ప్రస్థానంలో ప్రజల ఆదరాభిమానాలతో ముందుకు సాగుతోందన్నారు. రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ప్రజారంజక పాలన అందిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ దంగేటి డోలామణి, ఎంపీపీ కుడిపూడి భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు పందిరి శ్రీహరి రామ్‌గోపాల్, మండల పార్టీ అధ్యక్షుడు బొంతు గోవిందశెట్టి, సెంట్రల్ డెల్టాబోర్డు చైర్మన్ కుడుపూడి వెంకటేశ్వరబాబు, ఉప సర్పంచ్ కుడుపూడి సత్యనారాయణ, దాసరి డేవిడ్, యిళ్ల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముమ్మిడివరం కొండాలమ్మ చింత వద్ద చేయూత సభ ప్రాంగణంలో ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని అయినాపురం, అన్నంపల్లి, కొత్తలంక తదితర గ్రామాల్లో పార్టీ శ్రేణులు పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించాయి. కార్యక్రమాల్లో నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్, ఎంపీపీ కోలా గంగాభవానీ, హితకారిణి సమాజం చైర్‌పర్సన్ కాశీ బాలమునికుమారి, జెడ్పీటీసీ సభ్యుడు కుడిపూడి శంకరరావు, మండల పార్టీ కన్వీనర్ జగతా పద్మనాభం, టౌన్ కన్వీనర్ బొంతు సత్యశ్రీనివాస్, కోలా బాబ్జీ పాల్గొన్నారు.

అమలాపురం టౌన్: ప్రజల సంక్షేమమే ఊపిరిగా వైఎస్సార్ సీపీ పుట్టిందని, ఆ లక్ష్యంతోనే ముఖ్యమంత్రి జగన్ పార్టీని స్థాపించి నేడు ప్రజారంజక పాలన అందిస్తున్నారని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు అన్నారు. మంగళవారం అమలాపురం 16వ వార్డులోని సూర్యనగర్‌లో ఎమ్మెల్సీ సూర్యనారాయణరావు వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేసి ప్రసంగించారు. కార్యక్రమంలో పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మట్టపర్తి నాగేంద్ర, పార్టీ జిల్లా లీగల్ సెల్ నాయకుడు కుడుపూడి త్రినాథ్, వాసర్ల సుబ్బారావు, ముంగర ప్రసాద్, చొల్లంగి అప్పారావు పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ స్థాపించిన నాటి నుంచి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి అన్నారు. స్థానిక హైస్కూలు సెంటరులో మంగళవారం జరిగిన పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొని ప్రసంగించారు. తొలుత మాజీ ముఖ్యమంత్రి, దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత పార్టీ జెండాను ఆవిష్కరించారు. వైఎస్ జగన్‌ను వచ్చే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిని చేసేవరకూ పార్టీ నాయకులు, కార్యకర్తలు విశ్రమించకూడదని పట్టణ పార్టీ అధ్యక్షుడు బులినాని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, మున్సిపల్ వైస్ చైర్మన్ రుద్రరాజు నానిరాజు, కౌన్సిలర్ కట్టోజు సన్యాసయ్యదాసు, కుడుపూడి భరత్ భూషణ్, కల్వకొలను ఉమ, ఖ్వాజాబాబు తదితరులు పాల్గొన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలోని రోగులకు పార్టీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు తోరం గౌతమ్ రాజు ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శంకరరావు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం: జనం మెచ్చిన నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని జెడ్పీటీసీ సభ్యుడు గెద్దం సంపదరావు అన్నారు. మండలంలోని ఉప్పలగుప్తంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఎగురవేసి, స్వీట్లను పంచి పెట్టారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బద్రి బాబ్జి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కార్యకర్తలంతా కలసికట్టుగా పని చేసి మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు యర్రంశెట్టి రామచంద్రరావు, పెయ్యల రాజ్‌కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షులు అడబాల మాధవ, బదుగు గణేష్, ఎన్ఎస్ కుమార్, మండల జేసీఎస్ కన్వీనర్ కోటుం లోవరాజు, మండల యువజన విభాగం అధ్యక్షుడు ఓగూరి విజయ్‌కుమార్, సొసైటీ అధ్యక్షులు నడింపల్లి వాసురాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ బదుగు మేరీకుమారి, ఊటాల రామాంజనేయులు పాల్గొన్నారు.

కాట్రేనికోన: మండల కేంద్రమైన కాట్రేనికోనలో వంతెన వద్ద మండల కన్వీనర్ నల్లా నరసింహమూర్తి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కందికుప్పలో సీనియర్ నాయకుడు యేడిది చక్రపాణిరావు, పల్లంకుర్రులో నాతి సత్యనారాయణల చేతుల మీదుగా పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో సానబోయిన నాగేశ్వరరావు, సర్పంచ్ గంటి వెంకట సుధాకర్, నల్లా బేబి జానకి, మోకా చంద్ర నాగరత్నం, పాలెపు ధర్మారావు, వంకా ఏడు కొండలు, చొల్లంగి వెంకటేశ్వరరావు, కాశి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

అల్లవరం: అల్లవరం హైస్కూల్ సెంటర్‌లో మండల పార్టీ అధ్యక్షులు కొనుకు బాపూజీ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన కేక్‌ని ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు కట్ చేసి బాపూజీకి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభంజనం సృష్టిస్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కొనుకు గౌతమి, వైస్ ఎంపీపీ వడ్డి గంగ, జీవీకే చైర్మన్ తిక్కా ప్రసాద్, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షులు సాధనాల వెంకటరావు, నాతి శ్రీనివాసరావు, యల్లమిల్లి బోసు తదితరులు పాల్గొన్నారు.


మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పొన్నాడ తదితరులు


అమలాపురం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంచిపెడుతున్న పార్టీ నేతలు


స్వీట్లు తినిపించుకుంటున్న జెడ్పీటీసీ సభ్యుడు సంపదరావు, మండల పార్టీ అధ్యక్షుడు బద్రి బాబ్జీ


మండల పార్టీ అధ్యక్షుడు బాపూజీకి కేక్ తినిపిస్తున్న ఎంపీపీ శేషగిరిరావు

‘చేయూత’తో మహిళలకు ఆర్థిక స్వావలంబన


చేయూత పథకం ఆర్థిక సాయం చెక్కును విడుదల చేస్తున్న ఎమ్మెల్యే పొన్నాడ తదితరులు


సమావేశంలో ఎమ్మెల్యే పొన్నాడను ఆప్యాయంగా హత్తుకున్న వృద్ధురాలు

- ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్
- వైఎస్సార్ చేయూత లబ్ధిదారులకు నమూనా చెక్కు అందజేత

ముమ్మిడివరం: వైఎస్సార్ చేయూత పథకం ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన లభిస్తుందని ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధి కొండాలమ్మ చింత వద్ద జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గంలో 17,785 మంది లబ్ధిదారులకు సంబంధించి రూ.33.35 కోట్ల నమూనా చెక్కును అందజేశారు. తొలుత దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే పొన్నాడ మాట్లాడుతూ చేయూత పథకం ద్వారా అర్హులైన ప్రతి మహిళకు ఏడాదికి రూ.18,750 చొప్పున నాలుగేళ్లలో రూ.75 వేల ఆర్థిక సాయాన్ని అందిస్తున్నామన్నారు. ఆ సొమ్ముతో మహిళలు పేదరికాన్ని శాశ్వతంగా నిర్మూలించుకున్నారన్నారు. నియోజకవర్గంలో నాలుగు విడతలు కలిపి మహిళలకు సుమారు రూ.127.15 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ఉన్నత ఆశయంతో ఈ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో పేదల కోసం సుమారు రూ.2.60 లక్షల కోట్ల మేర నగదు బదిలీ చేశారన్నారు. అక్కచెల్లెమ్మల జీవితాల్లో ఆర్థిక, సామాజిక, రాజకీయ చైతన్యానికి కృషి చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శులు పెన్మత్స చిట్టిరాజు, పెయ్యల చిట్టిబాబు, ఢిల్లీ నారాయణ, నడింపల్లి సూరిబాబు, హితకారిణి సమాజం చైర్‌పర్సన్ కాశీ బాలమునికుమారి, ఎంపీపీలు కోలా గంగాభవానీ, మిరియాం జ్యోతి, జెడ్పీటీసీ సభ్యులు కుడిపూడి శంకరరావు, నేల కిశోర్‌కుమార్, ముదునూరి సతీష్‌రాజు, దొమ్మేటి శామ్యుల్ సాగర్, కోలా బాబ్జి, మండల పార్టీ అధ్యక్షుడు జగతా పద్మనాభం, పిన్నమరాజు శ్రీనివాసరాజు, కాదా గోవిందకుమార్, నల్లా నరసింహమూర్తి, బొంతు సత్యశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నెరవేరుతున్న పేదల సొంతింటి కల


లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

అమలాపురం టౌన్: అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా జగనన్న ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ల పత్రాలు అందుకుంటున్న పేదల్లో సొంతింటి కల నెరవేరుతుందన్న సంతృప్తి కనిపిస్తోందని జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు వంటెద్దు వెంకన్నాయుడు అన్నారు. స్థానిక వంటెద్దువారి వీధి వార్డు సచివాలయం వద్ద లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలను మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో చెన్నమల్లేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ కల్వకొలను బాబి, కశా వెంకట్రావు వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు తోట శ్రీను, యల్లమిల్లి రాజమోహన్, మామిడిపల్లి రాము, నల్లా ప్రసాద్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్ల పట్టాలు

ఉప్పలగుప్తం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల పట్టాలు అందుతున్నాయని వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుద్దటి నాగరాజు అన్నారు. మండలంలోని పెదగాడవిల్లి గ్రామంలో నాగరాజు అధ్యక్షతన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందించారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ నిమ్మకాయల కోటేశ్వరరావు, నిమ్మకాయల కాశీ, పెయ్యల కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించండి


దేవగుప్తంలో ఎన్నికలపై అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్ఐ హరీష్‌కుమార్


ఇందుపల్లిలో జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడుతున్న తాలూకా ఎస్ఐ శేఖర్ బాబు

అల్లవరం: రానున్న సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని ఎస్ఐ హరీష్‌కుమార్ అన్నారు. సర్పంచ్ సాధనాల వెంకటరావు అధ్యక్షతన దేవగుప్తం సచివాలయ ఆవరణలో ఎన్నికల నిర్వహణపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ హరీష్‌కుమార్ మాట్లాడుతూ ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కుని వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల వేళ యువత ఘర్షణలకు పాల్పడినా, ఓటర్లని రెచ్చగొట్టినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. తొలుత ఎస్ఐ హరీష్, సీఐఎస్ఎఫ్ ఎస్ఐ జేటీ జయరామ్ ఆధ్వర్యంలో దేవగుప్తం, డి.రావులపాలెం, ఎంట్రుకోన, గూడాల గ్రామాల్లో 60 మంది సీఐఎస్ఎఫ్ కమెండోలు కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో పోతుల నాగరాజు, కుడుపూడి సూర్యప్రకాష్, ఎంపీటీసీ రాంబాబు, వైఎస్సార్‌సీపీ గ్రామకమిటీ అధ్యక్షులు పెచ్చెట్టి వెంకటేశ్వరరావు, కార్యదర్శి పి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాల్లో అవగాహన సదస్సు

అమలాపురం రూరల్: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలైన జనుపల్లి, ఇందుపల్లిల్లో అమలాపురం తాలూకా ఎస్ఐ శేఖర్‌బాబు ఎన్నికలపై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలనేవి రాష్ట్ర, దేశ భవిష్యత్‌కు దిశా నిర్దేశం చేస్తాయన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అందరూ సహకరించాలని కోరారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

కిడ్నీ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి


కిడ్నీ వ్యాధులపై అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకరరావు


అమలాపురం టౌన్: కిడ్నీ వ్యాధులపై ప్రతిఒక్కరూ అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని అమలాపురం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శంకరరావు అన్నారు. కిడ్నీ డే సందర్భంగా స్థానిక ఏరియా ఆస్పత్రిలో కిడ్నీ వ్యాధులపై మంగళవారం జరిగిన అవగాహన సదస్సులో డాక్టర్ శంకరరావు మాట్లాడారు. అపోలో డయాలసిస్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో కిడ్నీ వ్యాధులు వచ్చిన తర్వాత, రాకుండా ఉండేందుకు వైద్యులు పలు సూచనలు చేశారు. కిడ్నీ మార్పిడి అనివార్యమైతే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, కిడ్నీ దానం చేసే వ్యక్తి ఆరోగ్య పరిస్థితి, కిడ్నీ అవసమైన రోగి పరిస్థితులపై వివరించారు. తాజా ఆహారాన్ని తీసుకుంటే కిడ్నీ వ్యాధులను చాలా వరకూ జయించవచ్చన్నారు. విపరీతంగా మందులు వాడితే ఆ ప్రభావం కిడ్నీలపై పడుతుందన్నారు. ఆస్పత్రి నెఫ్రాలజిస్ట్ డాక్టర్ అనిల్ కుమార్, యూరాలజిస్ట్, జనరల్ సర్జన్ డాక్టర్ కరుణాకరన్‌రెడ్డి, డయాలసిస్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సోహైల్, కిడ్నీ యూనిట్ మేనేజర్ వి.దుర్గాప్రసాద్, అపోలో మార్కెటింగ్ హెడ్ ఎన్.అంజిబాబు తదితరులు సదస్సులో ప్రసంగించి కిడ్నీ వ్యాధుల నివారణ, జాగ్రత్తల గురించి వివరించారు.

ఓటు హక్కుపై అవగాహన కల్పించాలి


ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో పాల్గొన్న ఆర్ఏఓ మునిస్వామి

యానాం: రానున్న ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆర్ఏఓ మునిస్వామి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎస్ఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రత్యేక సేవా శిబిరం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా ఇటీవలి యువత డ్రగ్స్ బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ఈ సమస్యపై అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ చింతపల్లి సుధాకర్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ఎస్.నరేష్, ఎస్.శ్రీనివాస్, కామర్స్ హెచ్ఓడీ యోగేందర్‌సింగ్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉమాదేవి, శ్రీదేవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా గడప గడపకూ మన ప్రభుత్వం


పత్తిగొందిలో వృద్ధురాలికి కరపత్రం అందజేస్తున్న నాయకులు

తాళ్లరేవు: పి.మల్లవరం పంచాయతీ సచివాలయం -2, తాళ్లరేవు సచివాలయం-2 పరిధిలోని గ్రామాల్లో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. పత్తిగొంది వెంకటేశ్వర కాలనీ, కొత్త కాలనీ, రాంజీనగర్, మాధవరాయుని పేట, కేశవస్వామి కాలనీ, రెడ్డివారిపేట, మద్రివారిపేట తదితర ప్రాంతాల్లో పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీని మళ్లీ గెలిపించాలని కోరారు. ఆయా కార్యక్రమాలలో వైఎస్సార్ సీపీ మండల యువజన విభాగం అధ్యక్షుడు మట్టపర్తి లోవరాజు, మండల సచివాలయాల కన్వీనర్ దున్నా సత్య శ్రీకాంత్, ఉప సర్పంచ్ పంపన రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు దున్నా రాంబాబు, వార్డు సభ్యులు తులసి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అశోక్‌ను కలిసిన నూతన ఏఎస్ఐలు


ఎమ్మెల్యే అశోక్‌ను సత్కరిస్తున్న నూతన ఏఎస్ఐలు

యానాం: ఇండియన్ రిజర్వు బెటాలియన్‌లో హెడ్‌కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహిస్తూ ఇటీవలే పదోన్నతి పొందిన నూతన ఏఎస్ఐలు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌ను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా నూతన ఏఎస్ఐలకు ఎమ్మెల్యే అశోక్ శుభాకాంక్షలు తెలియజేశారు. యానాం పోలీస్ శాఖకు అవసరమైన మౌలిక సౌకర్యాల గురించి తన దృష్టికి తీసుకొస్తే తప్పనిసరిగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

దోమల నివారణకు గంబూషియా చేపలు


నిల్వ నీటిలో దోమల లార్వాను తినే గంబూషియా చేపలను వదులుతున్న మున్సిపల్ కమిషనర్ మనోహర్

అమలాపురం టౌన్: మున్సిపాలిటీలో దోమల నివారణకు కడియం మత్స్యశాఖ కార్యాలయం నుంచి తీసుకుని వచ్చిన 2 లక్షల గంబూషియా చేపలను పట్టణంలోని 30 వార్డుల్లో గల నీటి నిల్వలు ఉండే డ్రెయిన్లు, చెరువులు, గుంటల్లో మంగళవారం వదిలారు. నిల్వ నీటిలో దోమల లార్వాను ఈ చేపలు తింటాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, కమిషనర్ ఎస్.మనోహర్‌తో పాటు ఆయా వార్డుల కౌన్సిలర్లు ఈ చేపలను నిల్వ నీరు ఉండే డ్రెయిన్లు, చెరువుల్లో వదిలారు. 23వ వార్డులో చైర్‌పర్సన్ సత్య నాగేంద్రమణి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా 28వ వార్డులో కమిషనర్ మనోహర్ చేపలను వదిలారు. పట్టణంలో దోమల నిర్మూలనకు మున్సిపాలిటీ చేస్తున్న ప్రయత్నాలకు తోడు ప్రజలు కూడా తమ ఇళ్ల వద్ద వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ మనోహర్ సూచించారు.

సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం


విలసవిల్లిలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న సర్పంచ్ ఊర్మిళాదేవి

ఉప్పలగుప్తం: మండలంలో విలసవిల్లిలో సర్పంచ్ సలాది ఊర్మిళాదేవి అధ్యక్షతన వైఎస్సార్ చేయూత లబ్ధిదారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి మంగళవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఊర్మిళాదేవి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన అందించేందుకు ఏటా ఒక్కొక్కరికి రూ.18,750 చొప్పున అందిస్తున్నారన్నారు. ఒక్క విలసవిల్లి గ్రామంలోనే 207 మంది రూ.38 లక్షల మేర లబ్ధి పొందారన్నారు. అనంతరం గ్రామంలో లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్, కార్యదర్శి దాసరి కృష్ణాజీ, పుత్సల ఏసు, బళ్ళ సతీష్, కోలా ఏసు, అడబాల సురేష్, ఆకపు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయ నిర్మాణ పనుల పరిశీలన

తాళ్లరేవు: ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రమైన తాళ్లరేవులోని సంతపేట సెంటర్‌లో నిర్మిస్తున్న వైఎస్సార్ సీపీ కార్యాలయ నిర్మాణ పనులను ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే పొన్నాడ బుధవారం ప్రారంభించనున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు దొమ్మేటి శామ్యూల్ సాగర్, వైస్ ఎంపీపీ ధూళిపూడి నాగేంద్రప్రాద్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆకుల వెంకటేశ్వర్లు, సామా ప్రకాష్, చిట్టూరి చలపతి, కాటంశెట్టి రామ్మూర్తి పాల్గొన్నారు.